# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కాలనీ సంక్షేమ సంఘాలతో సమావేశం**



సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

తుర్కయాంజాల్, అక్టోబర్ 27 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వింటేజ్ హోమ్స్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో వివిధ కాలనీకి చెందిన అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని రూ.2931 కోట్లతో అభివృద్ధి చేయడంతో పాటుగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అంతర్జాతీయ పరిశ్రమలను ఏర్పాటు చేశానని తెలిపారు. తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో రూ.96 కోట్లతో మిషన్ భగరథ పనులను చేపట్టి ప్రతి ఇంటికీ కృష్ణానీటిని అందించి ప్రజల నీటి కష్టాలను తొలగించామన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ నాయకులు సిద్ధం అవుతున్నారని, వారిని నమ్మి మోసపోవద్దని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, కౌన్సిలర్ కీర్తన, రాగన్నగూడ మాజీ సర్పంచ్ కందాడి లక్ష్మారెడ్డి, తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ సామ సంజీవరెడ్డి, మాజీ డైరెక్టర్ మేతరి అశోక్, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ డైరెక్టర్ ఏనుగు ఆనంద్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు ఆర్ల కృష్ణ, సుదర్శన్‌రెడ్డి, నాయకులు విజయానంద్‌రెడ్డి, రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, మేతరి శంకర్, ప్రేమ్‌కుమార్, శేఖర్‌గౌడ్, వివిధ కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

**దండుమైలారం ప్రజా ఆశీర్వాదసభలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 27 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండల పరిధిలోని దండుమైలారం గ్రామంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... మరోసారి ప్రజలు ఆశీర్వదిస్తే రూ. 400లకే వంటగ్యాస్, రైతుబంధు, ఆసరా పింఛన్ల పెంపు, మహిళలకు నెలకు రూ.3వేలు అందజేయంతో పాటు పేదప్రజలకు ఉపయోగపడే అన్ని రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందించేందుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, ప్రధాన రహదారులు, సెంట్రల్‌లైటింగ్‌తో పాటు గ్రామాలను అన్ని రంగాలుగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి దండుమైలారం ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట ఎంపీపీ కృపేశ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తువెంకటమరణారెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, డైరెక్టర్ వెంకటేశ్, సర్పంచ్ మల్లీశ్వరి జంగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి



ఎలిమినేడులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న సహకార సంఘం చైర్మన్ మహేందర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 27 : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని మంగల్‌పల్లి సహకార సంఘం చైర్మన్ మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో శుక్రవారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయన్నారు. అభివృద్ధి కోసం తపించే కిషన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు చంటి, బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.

## కేశంపేటలో బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు

కేశంపేట, అక్టోబర్ 27: కేశంపేట మండలంలోని గ్రామాల్లో షాద్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్‌కు మద్దతుగా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరుతున్నారు. పాపిరెడ్డిగూడ, ఇప్పలపల్లి తదితర గ్రామాల్లో నాయకులు ప్రచారం చేపట్టారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరంలేక జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27 : రంగారెడ్డిజిల్లా సర్వసభ్య సమావేశం కోరంలేక వాయిదా పడింది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరుగాల్సిన సర్వసభ్య సమావేశానికి పూర్తిస్థాయిలో సభ్యులు హాజరుకాకపోవటంతో వాయిదా వేస్తున్నట్లు చైర్‌పర్సన్ తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయి కోరంతో సమావేశం నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ ప్రచారాన్ని ముమ్మరం చేయాలి

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 27 : మండలంలోని ప్రతి గ్రామంలోనూ బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌గౌడ్ అన్నారు. లష్కర్‌గూడ, గండి చెరువు, అనాజ్‌పూర్, గుంతపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ చేపట్టిన అబివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చక్రవర్తిగౌడ్, ఎంపీటీసీ సాయికుమార్‌గౌడ్, నాయకులు సంజీవ, క్రాంతిగౌడ్, బాలుగౌడ్, కార్యకర్తలు ఉన్నారు.



## బీఆర్ఎస్ సభకు తరలివెళ్లిన నాయకులు

మంచాల, అక్టోబర్ 27: ఇబ్రహీంపట్నంలో శుక్రవారం జరిగిన నియోజక వర్గ బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరవుతున్నందున మంచాల మండలం వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ ముఖ్య నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జ్ఞానేశ్వర్, కే రాంరెడ్డి, చంద్రకాంత్, నాగరాజు, దశరథ, జంగయ్య, పద్మారెడ్డి, నర్సింహ్మా, సతీష్, వెంకటేష్, మంచాల రవి, సుందరయ్య, సంజీవ ఉన్నారు.



## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన కమిషనర్

ఆదిబట్ల, అక్టోబర్ 27 : మున్సిపల్ పరిధిలోని పోలింగ్ బూత్‌లో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ఆదిబట్ల మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 16 పోలింగ్ బూత్‌ల్లో విద్యుత్, తాగునీరు, ర్యాంపులు, టాయిలెట్స్ లను వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల సిబ్బంది, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మౌలిక సౌకర్యాలు లేని బూతులను గుర్తించి మరమ్మతులు చేపడుతామన్నారు.

## బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్ణాల అభివృద్ధి

**కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి**



అజిలాపూర్ నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, అక్టోబర్ 27 : కాంగ్రెస్ 70 ఏండ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించాలని కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిలు కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు. బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్ణాలు అభివృద్ధి చెందాయని పునరుద్ఘాటించారు. శుక్రవారం వెల్దండ మండలం అజిలాపూర్, అంతిరెడ్డిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం ఇతర మండల నాయకులు పాల్గొన్నారు. మల్లీశ్వరస్వామి, అంతిరెడ్డిపల్లి హనుమాన్ ఆలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. గ్రామంలో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ లను నమ్ముకుంటే ఆగం చేస్తారని, వారి మాయమాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. అనంతరం కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్ కాలె లక్ష్మమ్మ, కుమార్, వెంకటేశ్వర్‌రావు, బీరయ్య, మైసయ్య, అంజయ్య, ఎంపీటీసీ రాములు, నిరంజన్, నాయకులు గోపాల్‌నాయక్, ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, నర్సింహ, కాలె వెంకటేష్, సులోచనమ్మ, ఆనంద్, దేవేందర్, శ్రీను, ప్రబాకర్, ప్రవీణ్, ఉన్నారు.

**కారుతోనే మా ప్రయాణం..**

కారుతోనే మా ప్రయాణం కొనసాగిస్తామని వెల్దండ మండలం పోతెపల్లి గ్రామస్తులు తేల్చిచెప్పారు. శుక్రవారం పోతెపల్లి గ్రామంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ను కలిసిన పోతెపల్లి గ్రామానికి మాజీ ఎంపీపీ రాజశేఖర్, నాయకులు ఒగ్గు కృష్ణయ్య, డీలర్ వెంకటయ్య, ఉప సర్పంచ్ సైదయ్య, బాలయ్య వార్డు సభ్యులు పెంటయ్య, తేనేశ్‌యాదవ్, మహేశ్, మార్కండయ్య, చిన్న సైదులు , నాగయ్య, రాములు, జంగయ్య, ఎల్లయ్య, శ్రీను , బోయిన్‌పల్లి యాదయ్య, కొమ్ము శ్రీను తదితరులు బీఆర్ఎస్‌తోనే మా ప్రయాణం సాగిస్తామని తెలిపారు.

## పట్నంలో పోలీసుల కవాతు



ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 27 : ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ.. శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా తహసీల్దార్ కార్యాలయం, పాత పోలీస్‌స్టేషన్, రిజిస్ట్రేషన్ కార్యాలయం, మహంకాళీ ఆలయం నుంచి మంచాల రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కవాతు నిర్వహించారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నిబంధనలకు విరుద్ధంగా ఎవరైన వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం ఏసీపీ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ గోవింద్‌రెడ్డి, ఎస్సై మైబెల్లి, మారయ్య తోపాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.